క్లుప్తంగా

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

వీఆర్ పురం: క్రీడల పట్ల యువత ఆసక్తి పెంపొందించుకోవాలని సచివాలయ కన్వీనర్ల ఇన్‌చార్జ్ బొడ్డు సత్యనారాయణ, వడ్డిగూడెం సర్పంచ్ సోడె నరసమ్మ అన్నారు. వీఆర్ పురంలోని క్రీడా మైదానంలో ఆదివారం వీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ ప్రారంభం

ఎటపాక: కృష్ణవరం యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గొండ్వానా క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ప్రారంభించారు. చింతూరు డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను ఆదివాసీ నేతలు మడివి నెహ్రూ, కాకరాజు చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. మొదటి బహుమతిగా రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15వేలు, మెమొంటోలను అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

రహదారులు జలమయం

హుకుంపేట: మండల కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం ఆదివారం కురిసింది. దీంతో మండలంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రధాన రహదారి కామయ్యపేట రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో వాహనచోదకులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు.

తీర్మానం రద్దుకు కృషి



సమావేశంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, జేఏసీ నాయకులు

చింతూరు: గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో కలిపే తీర్మానం రద్దుకు కృషి చేస్తామని ఆదివాసీ ప్రజాప్రతినిధులు హామీనిచ్చారు. ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం చింతూరులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసీ సమాజానికి జరుగుతున్న అన్యాయంపై తాము కూడా ముందుండి పోరాడతామని తెలిపారు. సమావేశంలో భాగంగా తీర్మానం రద్దుకు, ఆదివాసీ ప్రజల్లో అవగాహన కోసం చైతన్య యాత్రలు నిర్వహిస్తామన్నారు. ఎంపీపీ సవలం అమల, జేఏసీ నాయకులు జె.నరేష్, ఎస్.సురేష్, చిన్నారెడ్డి, రాజు, నారాయణ, గణేష్, ప్రవీణ్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుడికి విశేష పూజలు



హోమం చేస్తున్న భక్తులు

రావికమతం: టి.అర్జాపురంలోని బాల వరసిద్ధి వినాయకుని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఆదివారం సంకష్టహర చతుర్థి సందర్భంగా పలువురి దంపతులతో అర్చకుడు లక్ష్మణరావు దూర్వాయుగ్మార్చన ప్రత్యేక పుష్పార్చన, విశేష సుగంధ ద్రవ్యాలుతో లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు.

కల్యాణోత్సవాలు ప్రారంభం

మాడుగుల రూరల్: జాలంపల్లి పంచాయతీ శివారు పిట్టగెడ్డ భీమలింగేశ్వర స్వామి మహా మండలాభిషేకం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం ఆలయంలో ఆదిత్యాది నవగ్రహలకు మహ మండలాభిషేకం నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణ దాత బుద్దా రామవరప్రసాదు, నాగరాజేశ్వరి దంపతులు సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభించారు. సోమవారం స్వామివారి కల్యాణోత్సవాలతో కార్యక్రమం ముగుస్తుంది.

ఘనంగా గ్రామ దేవతల పండగలు

మాడుగుల రూరల్: గ్రామ దేవతలు పండగలు ఆదివారం పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కె.జె.పురం, సాగరం, సురవరం, ఘాట్ రోడ్డు గ్రామాల్లోని మోదకొండమ్మ ఆలయాల్లో భక్తులు ఒడ్డు పండగలు నిర్వహించారు.

సీఎం జగన్‌తోనే గిరిజన ప్రాంతాభివృద్ధి

- 75 ఏళ్ల తరువాత గిరిజన గ్రామాలకు రహదారుల కల్పన
- గోమంగిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి విశేష స్పందన
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



గోమంగిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే గిరిజన ప్రాంత అభివృద్ధికి బాటలు పడిందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. మండలంలోని గోమంగి సచివాలయం పరిధిలోని గోమంగి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న లబ్ధి, గత ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను వివరించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం స్టిక్కర్లను అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ పార్టీల కతీతంగా ఎంతో మేలు చేస్తున్న జగన్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి, జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. గోమంగి పంచాయతీ కేంద్రానికి మూడు వైపుల నుంచి రింగు రోడ్డు వేసిన ఘనత మన ప్రభుత్వానిదన్నారు. జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, మాజీ జెడ్పీటీసీ సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ సింహాచలం, నాయకులు సూరయ్య, చిన్నారావు, తమ్మన్న, సచివాలయం కన్వీనర్లు బాలరాజు, గ్రామస్తులు నరేష్, కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.



గుంటసీమలో కరపత్రాలు అందజేస్తున్న కన్వీనర్ రాంబాబు,పార్టీ శ్రేణులు

డుంబ్రిగుడ: గుంటసీమ పంచాయతీతో పాటు కండ్రుం పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.
వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు , నాయకులు సర్పంచ్ నాగేశ్వరరావు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.
హుకుంపేట: గూడలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యేల్, మండల కో–కన్వీనర్ కె.కోటిబాబు, నేతలు పాల్గొని పథకాలపై అవగాహన కల్పించారు.
కొయ్యూరు: మండలంలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు, డౌనూరు ఎంపీటీసీ అప్పారావు, మూలపేట సర్పంచ్ రావుల వెంకటలక్ష్మి తదితరులు పర్యటించారు. ప్రజా సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.
సచివాలయ కన్వీనర్ నూకరాజు, సురేష్ పట్నాయక్, మండల బూత్ కన్వీనర్ పొట్టిక పోతురాజు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.
జి.మాడుగుల: పాలమామిడి పంచాయతీలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సురభంగి రామకృష్ణ, పంచాయతీ కన్వీనర్ యు.గణపతి, వి.రాధా, కె.కోడాపల్లి, కుంబిడిసింగి సచివాలయాల్లో వెన్నెల తదితర గ్రామాల్లో సచివాలయ కన్వీనర్ కె కొండబాబు ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. వలంటీర్లు, గృహసారధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్రివాడలో గ్రామస్తులకు పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

గూడెంకొత్తవీధి: సంకాడ పంచాయతీలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమన్నారు. ఇంటింటికీ తిరిగి స్టిక్కర్లు అతికించారు. మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్ లక్ష్మి, దేవరాపల్లి ఎంపీటీసీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.
చింతపల్లిరూరల్: బెన్నవరంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి తదితరులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.
రంపచోడవరం: మర్రి వాడ పంచాయతీ ధరమడుగుల, ఐ.పోలవరం గ్రామంలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎంపీపీ బందం శ్రీదేవి, జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, జేసీఎస్ మండల కన్వీనర్ పండా రామకృష్ణ దొర, సర్పంచ్‌లు కుమారి, వెంకటలక్ష్మి, ఎంపీటీసీ సాయిబాబు దొర, వార్డు మెంబర్లు బాపిరాజు, సరస్వతి, వెంకటలక్ష్మి, నాయకులు రాజన్నదొర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.
ఎటపాక: మండలంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గౌరిదేవిపేటలో సొసైటీ చైర్మన్ ఆకుల వెంకటరామారావు, గన్నవరంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇంటింటికి స్టిక్కర్లు అంటించారు. కన్వీనర్లు నవీన్, సాయిబాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.
రాజవొమ్మంగి: వాతంగి, లోదొడ్డి పంచాయతీల్లో మండల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ భీంరెడ్డి శుభలక్ష్మి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, కో–ఆప్షన్ మెంబర్ కామేష్, నాయకుడు జాన్‌బాబు, కన్వీనర్లు మరియమ్మ, దేవుడు, భాస్కరరావు పాల్గొన్నారు.
దేవీపట్నం: ఇందుకూరుపేటలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళీ, పెద్దబ్బాయిదొర, బాబ్జి, సత్యనారాయణ, మురళీ, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.
కూనవరం: చూచిరేవుల గూడెం పంచాయతీ ఐటీడీఏ ఫామ్‌లో కొండరెడ్ల కాలనీలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో జేసీఎస్ ఇన్‌చార్జి ఆవుల మరియాదాస్, మండల పార్టీ కన్వీనర్ కోటేశ్వరరావు, ఎంపీపీ పాయం రంగమ్మ, ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి, మేరుకులం, ఆరెకటిక రాష్ట్ర డైరెక్టర్లు గంగాధర్, వెంకట్రామారావు, ఎంపీటీసీ అనంతలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు కొండలరావు, గుజ్జా బాబు, దివాకర్, సర్పంచ్‌లు నిరోషా, పార్వతి, అభిరామ్, సునీత, పాపారావు తదితరులు పాల్గొన్నారు.
వీఆర్ పురం: రేఖపల్లి పంచాయతీ గొల్లగుడెంలో సచివాలయ కన్వీనర్లు చీమల కాంతారావు,మడకం కన్నారావు ఆధ్వర్యంలో జరిగిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తిబాబు, వెంగళవారం, నరేష్, రాజేష్, వినోద్, అప్పన్నబాబు, డేవిడ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. చిన మట్టపల్లి పంచాయతీ చింతరేగుబల్లి, గుండుగుడెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ రామరావు, సొసైటీ చైర్మెన్ మురళి, సచివాలయ కన్వీనర్ జయరాజ్, ముత్యాలరావు పాల్గొన్నారు.



గ్రామస్తులకు పథకాలపై అవగాహన కల్పిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్



పాలమామిడిలో కరపత్రం ఇస్తున్న మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ



సంకాడలో పర్యటిస్తున్న ఎంపీపీ కుమారి , మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు



కండ్రుంలో స్టిక్కర్లు అందజేస్తున్న నేతలు, కన్వీనర్లు



లోదొడ్డిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు



ఇందుకూరుపేటలో గ్రామస్తులకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు



ఐటీడీఏ ఫామ్‌లో ఇంటింటికీ వెళ్ల పథకాలను వివరిస్తున్న నేతలు



రేఖపల్లి గొల్లగుడెంలో స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న నేతలు



గౌరిదేవిపేటలో ఇంటింటికి స్టిక్కర్లు అతికిస్తున్న కన్వీనర్లు

అభివృద్ధి బాటలో గిరి గ్రామాలు



సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ సీతమ్మ, నేతలు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలోని బంగారుమెట్ట పంచాయతీ రంగస్నకొండ గ్రామంలో ఆదివారం జెడ్పీ నిధులు రూ.4లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎంపీపీ సీతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్, నేతలు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ గ్రామానికి సీసీ రోడ్డు మంజూరవడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన్యంలో రహదారులు, కల్వర్టులు, వంతెనలు నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని, రవాణా వ్యవస్థ మెరుగుపడిందన్నారు. గత ప్రభుత్వం హామీలతో కాలయాపన చేసిందని, దీంతో గిరిజనులు రవాణా కష్టాలు ఎదుర్కొన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఎన్నడూ లేని విధంగా గిరిజన గ్రామాలు సంక్షేమం, అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. నేతలు జయదేవ్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



మత్స్య మాడుగులమ్మ జాతర మహోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

జి.మాడుగుల: మత్స్య మాడుగులమ్మ జాతర మహోత్సవాలను ఈ నెల 30 నుంచి మే 2వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు మత్స్యరాస వరహాలరాజు, అధ్యక్షుడు మత్స్యరాస రామకృష్ణంరాజు, కార్యదర్శి కూడా వరప్రసాద్(కెవీ) తెలిపారు. మత్స్య మాడుగులమ్మ ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఉత్సవాల పోస్టర్‌ను ఉత్సవ కమిటీ నాయకులు ఆవిష్కరించారు. మాజీ ఎంపీపీ మత్స్యరాస వెంకటగంగరాజు, ఎస్.వి.రమణ, ఉపాధ్యాయులు భగవాన్‌రాజు, సత్యనారాయణరాజు, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీపతిరాజు, ఉత్సవ కమిటీ నాయకులు సింహాచలంరాజు, వెంకటరమణ, ఆలయ కమిటీ సభ్యుడు సత్తిబాబు, గణపతి, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటన రేపు

రంపచోడవరం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మంగళవారం మండలంలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎల్లవరం సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు తెలిపారు. రంపచోడవరం ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొంటారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమంలో పాల్గొంటారు. భీమవరం, వాడపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంకు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. వాడపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమానికి మండల కన్వీనర్, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైస్ ఎంపీపీలు, జెసీఎస్ మండల ఇన్‌చార్జిలు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరు కావాలన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు



రోగులకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న స్వామిజీ

రంపచోడవరం: రంపచోడవరంలోని రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించినట్టు మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో అవసరమైన వారికి, రక్తపరీక్షలు 63మందికి, థైరాయిడ్ పరీక్షలు నలుగురికి, ఫిజియోథెరపీ తొమ్మిది మందికి ఎక్స్‌రేలు, 13 మందికి, ఈసీజీ ఇద్దరికీ చేసినట్టు స్వామీజీ తెలిపారు. శిబిరంలో రామకృష్ణ మిషన్ మేనేజర్ స్వామి రఘువీరానందాజీ. స్వామి సేవ్యనందజీ, స్వామి ప్రదితానందాజీ, డాక్టర్లు తలారి వెంకట సుబ్బారావు, జి.భాస్కర్, రాయుడు శ్రీనివాస్, సంపత్ కుమార్, రామకృష్ణ మిషన్ క్యాంప్ కో–ఆర్డినేటర్ కానుమొను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి వారు సుమారు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన 15 మందికి కళ్లజోళ్లు. ఏడు మందికి కంటి ఆపరేషన్లు కోసం వేమగిరి తరలించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులకు వారి సహాయకులకు అన్న వితరణ చేశారు.

హనుమాన్ శోభా యాత్రకు పయనం

పాయకరావుపేట : అనకాపల్లిలో జరిగే శ్రీ హనుమాన్ శోభాయాత్రకు పట్టణం నుండి పలువురు హనుమాన్ భక్తులు బయలుదేరి వెళ్ళారు. ఆదివారం అనకాపల్లిలో గల శ్రీ సూర్యానారాయణ మంది రం వద్ద జరుగుతున్న హనుమాన్ శోభా యాత్రలో పాల్గొనడానికి హనుమాన్ భక్తులు మోటారు బైక్‌ల పై బయలుదేరారు. వికాస తరంగిణి ప్రతినిధి చిక్కాల శ్రీనుతో పాటు పలువురు శోభాయాత్రకు తరలివెళ్లారు.

నేడు ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన

దేవీపట్నం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం మండలంలో పర్యటించనున్నట్టు ఎంపీపీ కుంజం మురళీ తెలిపారు.
ఇందుకూరుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఉదయం పది గంటలకు మూడవ విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నట్టు చెప్పారు.

నేడు ఎర్రబొమ్మలలో 'గడప గడపకు'

చింతపల్లిరూరల్: మండలంలో ఎర్రబొమ్మల సచివాలయ పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు హాజరుకానున్నట్టు ఆయన తెలిపారు. సర్పంచులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆయుర్వేదంతో రోగాలకు చెక్



యోగా శిక్షణలో మాట్లాడుతున్న సుందర్‌రాజ్

అనకాపల్లిటౌన్ : ఆయుర్వేదంతో అత్యంత క్లిష్టమైన వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చని రాష్ట్ర ఆయుర్వేద పరిశోధన సంస్థ డైరెక్టర్, వైద్యుడు పేరువమళ్ల సుందర్‌రాజ్ అన్నారు. స్థానిక జార్జిక్లబ్ ఆవరణలో ఆదివారం విశ్వ ఆయుర్వేద పరిషత్, భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు భీశెట్టి దోరమనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన మాట్లాడారు. నొప్పులు కలిగించే అత్యంత క్లిష్టమైన వ్యాధుల నివారణ విధానాలను వివరించారు. లంబార్ స్పాండిలోసిస్, సెర్వికల్ స్పాండిలైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్ వంటి నొప్పుల లక్షణాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అస్తవ్యస్తమైన జీవనశైలి, విపరీతమైన మానసిక ఒత్తిడి వలనే శరీరంలో మార్పులు జరిగి నొప్పులు మొదలవుతాయన్నారు. పరిశుభ్రమై ఆహారం, సమయానికి భోజనం, నిద్ర, సూర్యోదయం కన్నా ముందు మేల్కొని శారీరక శ్రమ చెయ్యడం, మనసును ప్రశాంతంగా ఉంచడం ద్వారా నొప్పులు కలిగించే ఎన్నో వ్యాధులను నిర్మూలించవచ్చని సూచించారు. ఆరోగ్య ధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థలో ఈ నెల 15 నుంచి 21 వరకు ఉచిత ఆయుర్వేద యోగ శిక్షణా సప్తాహం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 29 నుంచి మే 1వ తేదీ వరకూ జీవన విద్య వర్క్‌షాప్‌లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో యోగా శిక్షకులు వీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల నరసింగరావు, పెంటకోట సుబ్రహ్మణ్యం, కోలపర్తి కన్నబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ ఆరాధనలు



బెంజిపూర్ చర్చిలో ప్రార్థన చేస్తున్న పాస్టర్ సంజీవ్‌కుమార్




శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవ సోదరులు



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

అరకులోయ రూరల్: మన్యంలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. చర్చిలను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు బోధనలు వినిపించారు. పాస్టర్లు మాట్లాడుతూ మానవాళి కోసం ఏసుక్రీస్తు పునరుత్థానము పొందిన దినం ఈస్టర్ వేడుక జరుపుకుంటారని తెలిపారు. ఈస్టర్ వేడుక విశిష్టతను వివరించారు. క్రైస్తవ గీతాలు ఆలపించారు. విందు భోజనం నిర్వహించారు. అరకు మండలంలో మాడగడ పంచాయతీ బెంజిపూర్ క్రైస్తవ చర్చిలో పాస్టర్ సంజీవ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘస్తులు శాంతిభూషణ్‌రాజ్, డొంబుర్‌దోర్, నారాయణ, రాజేష్, సునిత, ఆనంధండ్‌దాస్, సంజయ్, మేరిమణి తదితరులు పాల్గొన్నారు.
కొయ్యూరు: రాజేంద్రపాలెం యునైటెడ్ చర్చికి చెందిన క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకను పురస్కరించుకొని చర్చి నుంచి బయలుదేరి రాజేంద్రపాలెం శివారు వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు బోధనలను వినిపించారు. కొయ్యూరు, రేవళ్లు, మంప, రావణాపల్లి, శరభన్నపాలెం, దేగలపాలెం, కాకరపాడు, పిట్టచలంతో పాటు అనేక గ్రామాల్లో ఈస్టర్‌ను ఘనంగా నిర్వహించారు
ఎటపాక: మండలంలోని జీకే పాడు, గౌరిదేవిపేట, సీతాపురం, నందిగామ తదితర గ్రామాల్లోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెల్లవారుజామున మహిళలు, యువకులు, చిన్నారులు కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. ముస్తాబుచేసిన క్రైస్తవుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. పలు చర్చిల్లో చిన్నారులు క్రైస్తవ గీతాలకు నృత్యాలు చేశారు.

యూబీఐ స్పెషల్ డ్రైవ్



గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటర్

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు ఆదివారం విద్యార్థుకు బ్యాంకు ఖాతాల కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. పాఠశాలలో మొత్తం 430 మందికి బ్యాంకు ఖాతాలు తెరచి పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని సబ్ మేనేజర్ లోవరాజు తెలిపారు. పాఠశాల ఇప్పటికే సుమారు 100 మందికి ఖాతాలు తెరవగా, మరో మూడు రోజులపాటు డ్రైవ్ కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చే కాస్మోటిక్స్ చార్జీలు ఇతరత్రా నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందన్నారు. ప్రిన్సిపాల్, విద్యార్థి పేరుతో జాయింట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు. ఇటీవల కేంద్రం ప్రభుత్వం అనాథ పిల్లల కోసం ప్రకటించిన మిషన్ వాత్సల్య పథకానికి సంబంధించి కూడా బ్యాంకు అధికారులు బ్యాంకు ఖాతాలను తెరుస్తున్నారు. తల్లి లేదా అకౌంట్ తెరుస్తున్నట్టు సబ్ మేనేజర్ లోవరాజు తెలిపారు. ఈ విధంగా ఇప్పటి వరకు బ్యాంకుకు వచ్చిన సుమారు 35 మందికి ఖాతాలు ప్రారంభించామన్నారు. మిషన్ వాత్సల్య పథకానికి ఈ నెల 15వ తేదీ ఆఖరి గడువు కావడంతో బ్యాంకు ఖాతాలు కోసం అభ్యర్థులు తరలివస్తున్నారు.

540 మందికి ఉచిత కంటి పరీక్షలు

అచ్యుతాపురం (అనకాపల్లి): బ్రాండిక్స్ అపెరల్ సిటీలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 540 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 15 మంది రక్తదానం చేశారు.ఉచిత కంటి వైద్య శిబిరానికి విచ్చేసిన 353 మందికి కంటి అద్దాలు అందజేశారు.